

తరగని గని

పాలడుగు
వెంకటేశ్వరరావు

అంతకు కొన్ని నిముషాల ముందే –

మునిమాపు చీకటి పడింది. దీపాలు వెలిగేయి.

నలుగురు కుర్రాళ్ళు కేరింతలుకొడుతూ వీధి వెంట సాగిపోయేరు. వాళ్ళముందు ఇద్దరు ఆడపిల్లలు వెడుతున్నారు. పకపకలు. వికవికలు. ఈ కుర్రాళ్ళ గొడవకి ఆడపిల్లలు మా ఇదయిపోతున్నారు. బాధపడిపోతున్నారు. కళ్ళవెంట నీళ్ళు పెట్టుకుని మెలికలు తిరిగిపోతూ వున్నారు.

ఇది తప్పు. వయసు చిలిపితనం. అనాగరీకం. తెలియనితనం.

'తప్పుబాబూ' అని, వాళ్ళకి చెప్పేవారు లేరు. అందుచ
వాళ్ళదగ్గరకి వెళ్ళి చెపుదామని అనుకుని – 'తప్పుబాబూ' అన్నా
తనకి తోచింది చెప్పేడు. సిన్సియర్‌గానే అన్నాడు.

వాళ్ళు ఆగారు. తీక్షణంగా చూసేరు అతన్ని. కోప
బుసలు కొట్టేరు. కళ్ళెర్రజేసారు.

అతని నలిగి మాసిన బట్టలు ! రేగిన జుట్టు. ఎర్రగా ఆ
లోతుకుపోయిన కళ్ళు. అస్తిపంజరం వంటి ఆకారం. – అంద
ఒకడు అతని కాలరు పట్టుకున్నాడు. ఎడాపెడా మొరటుగా గుంజే

'ఎవఁడ్రా నువ్వు? నీకెన్ని గుండెలు!?'

'నేను ... నేనే' గింజుకున్నాడు అతను. వదిలించుకో
పేడు.

'అహే! వీడు వీడేనటరోయ్?! - నవ్వు.

'మందు కొట్టినట్టున్నాఁడ్రా, సన్నాసీ? ఏరా? ఏంటి కథా?'

'వళ్ళు చిమచిమలాడ్తూ వుందేవిఁటా, వీరేశ్వర్? అయితే
ొక్క మా తడాఖా'

నలుగురూ పటపటమని నాలుగు వాయించేరు. అతని చొక్కా
ంది. బుగ్గలు వాచేయి.

'ఇక చాల్లెండిరా. పదండి పదండి. ఫస్ట్ షో టయిమయి
ంది.' అనుకుంటూ అతన్ని వదిలేసి, వాళ్ళు చకచకా సాగి
పేరు. అలా జరిగింది కొన్ని క్షణాలలోనే – అంతా! అతన్కి
మంటగా వుంది. నొప్పిగా ఉంది. నీరసం, నిస్త్రాణా అనిపించింది.
ులకి కమిలిన చర్మం చిమచిమలాడింది. మంటపెట్టింది.

రేగిన జుట్టు సరిచేసుకుని, నిలబడి – వాళ్ళనే చూస్తు వుండి
పేడు, అతను. ఏది తప్పు? ఏది ఒప్పు? విచిత్రమయిన
ూజిక పరిస్థితుల్లో వీటిని నిర్వచించటం ఎల్లా? వాటి వాటిని
పీసి చెప్పగలగటాన్కి, 'ఒకడు' సంపాదించుకోవలసిన అర్హత
ిటి? ఇట్లా జరిగిందేమిటి? తనేం చేయబోయేడు? ఏమయిందీ?

దవడ కలుక్కుమంది. మహజోగా వాయించేరు కుఁర్రవాళ్ళు!

'అమ్మా' అని అప్రయత్నంగానే అనేసేడు అతను. నొప్పి.
ుపున్నా.

అమ్మ!

అమ్మ – తనబిడ్డ అడ్డాలలో వున్నప్పుడే – భర్తపోతే – ఆ
నే నమ్ముకుని పువ్వులాగ కళ్ళల్లోపెట్టి. పెంచుకునింది. రెక్కలు
క్కలు చేసుకుని సంపాదించి తన బిడ్డని విద్యావంతుడుగానూ
యోజకుడుగానూ చేయాలని తాపత్రయపడింది. ప్రయత్నాలు
ింది.

'అమ్మా. డబ్బుకావాలే' అంటే – 'తీసుకోబాబూ' అంటూ –
దించింది. 'ఎందుకు?' అని అడగలేదు. 'తగలెయ్యకురా' అని
ులు చెప్పలేదు. అమ్మ రక్తాన్ని డబ్బుగా అందుకుని అతనూ –

'ఒకరోజు' అలాగే తిరిగేడు. తెగిన గాలిపటంలాగ లక్ష్యాన్ని
ిచేడు.

స్నేహితుల్తో కలిసి ఆడపిల్లల్ని ఏడిపించేడు. ఆకతాయి
ాలు వేశేడు.

చదువు ఎగ్గొట్టి సినిమాలు చూసేడు. రోడ్లు సర్వే చేసేడు –
వూరికినే.

పేకాడేడు, వుషారుషారుగా.

డబ్బుపెట్టి మజాచేసేడు.

బట్ట నలగనివ్వలేదు.

క్రాపు చెరగనివ్వలేదు. కాలు కందనీయలేదు.

గిఁరున రోజులు తిరిగి – అతివిలువయిన కాలం గడిచిపోయి–
కేవలం పుచ్చిపోయిన శరీరాన్ని – అప్రయోజకత్వాన్నీ, మిగుల్చుకొని
పారసయిట్‌లాగా మిగిలిపోయేడు.

ఏవీ ఆ రోజులు?

ఏరీ ఆ స్నేహితులు?

ఎక్కడా ఆ సర్దాలు?

జారిపోయిన రోజుల్ని ఎలాగా అంది పుచ్చుకోవటం?!

పండిన శరీరంతో వాడివత్తలయిన కాలు చేతులతో ఇంకా
నిరంతరం శ్రమిస్తూ తనకోసమే రక్తాన్ని చమటగా కారుస్తూ, ఆశగా
కొడుకు భవిష్యత్తు గురించే కలలుకంటూ వున్న అమ్మకి వాస్తవాన్ని
తెలపటం ఎలా?

భయంకర మయిన ఆ నిజాల్ని తెలుసుకుంటే ముసలిప్రాణం
ఆషాక్‌కి తట్టుకొని నిలబడ గలుగుతుందా?!

కిఁరుమంటూ ఒకకారు ఆగింది – సడన్ బ్రేకుతో.

ఫూల్! రోడ్డుమధ్యన నిలబడి ఏంచేస్తున్నావ్?! చావా
లనుందా? – సూటిప్రశ్న వచ్చింది. తనకి చావాలని లేదని అడ్డంగా
తలూపి – ప్రక్కకి తొలిగాడు అతను. కారు సాగిపోయింది. ఆకారు
వెనుకనే ఒకరిక్షావెళ్ళింది. రెండుసైకిళ్ళువెళ్ళాయి. ఇద్దరు నడివయసు
మనుషులు ఏదో విషయంమీద ఘర్షణపడుతూ సాగిపోయారు.

అవును. ఆరోజులు ఇక అందవు. వేగంగా దొర్లిపోయాయి.

ఆస్నేహితులూ – ఎవరిదార్ని వాళ్ళు వెళ్ళిపోయారు. ఇపుడు
ఎదురయినాకూడా గుర్తించి పలకరిస్తారో లేదో – అనుమానం!
ఆ సర్దాలు అనుభవించటాన్కి ఓపికలేదు. డబ్బూలేదు. డబ్బు! ఈడబ్బు
– తనసౌకర్యంకోసం మనిషి సృష్టించుకున్నటుపంటిది. డబ్బు
సంపాదించటం చాతకాని వాడికి, ఖర్చుపెట్టేహక్కులేదు. ఎందుకులేదు?
ఎంతమందిని చూడటంలేదు? సరే. మహానుభావ. నువ్వూకర్చుపెట్టూ.
కాదన్నదెవరు? కానీ – ఏదీ? ఏమిటా కర్చుపెట్టటం? నీతలకాయని.
ఆతలకాయలో ఆలోచనల్ని తావిచ్చి వాట్ని కర్చుపెట్టవోయ్, కామేశం!
ఒకే?!

నవ్వుకున్నాడు, అతను.

ఆనవ్వుకి వెంటనే భయంకరమయిన ఆలోచన వచ్చింది. విషాదంలో ముంచివేసిందతన్ని. అవాళ వుదయమే – తన ముసలి తల్లిని డబ్బుకావాలని అడిగేడు – అతను. డబ్బాలో పోగేసిన చిల్లర డబ్బులు తెచ్చి ఇచ్చింది. ఆమె ! కొడుకు దోసిట్లో పోసింది.

'నాన్న. ఇదివరకట్లా నా వంట్లో ఓపిక లేదురా. సంపాదనా లేదు. నాకాలుచేతులు పడిపోయే పరిస్థితికి వచ్చాయిరా.' – గాజుకళ్ళతో వాత్సల్యంగాచూస్తూ ఆమె, నవ్వింది. ప్రేమగా బుజంమీద చేయివేసింది. ఆవెంటనే వెక్కి వెక్కి ఏడ్చింది. అతని గుండెల్లో మొహందాచుకుని గట్టిగా ఏడ్చింది. అతన్ని కావిలించుకుని బావురుమంది. అతని వంటిని ఆప్యాయంగా నిమిరింది. – అతనితల్లి.

అతను భయంభయంగా ఆమె మొహంలోకి చూసాడు.

'నాప్రాణం ఎప్పుడో ఎగిరి పోతుంది. అప్పుడు నిన్నెవరు చూసుకుంటారు బాబు ?! నీకు ఏమయినా కావలసివస్తే, ఎవర్నడుగుతావురా, కన్నా ! ఎలా ? ఎలా ?' అంటూ ఆమె గొణిగింది, గద్గద స్వరంతో దిగులుతో కుమిలి పోయింది.

అతను వులికి పడ్డాడు :

అస్పష్టమయిన భయం అతన్ని కబళించాలని చూసింది. దాని ప్రయత్నాలను భగ్నం చేయాలని అతను, నిలబడి, పోరాటం సాగించాలని ప్రయత్నించాడు.

అది ఇంకా – సాగుతూనే వుంది. అంతర్మథనం. అస్తిత్వం కోసం ఆరాటం ! ఆలోచనల్ని అవతలికి తోసి, నిర్లక్ష్యంగా తలఎగరేసి – అతను చకచకా నడిచాడు.

అతని వళ్ళుతీపులు పెడుతోంది. మొహంమంటగావుంది. చర్మం చిట్లి ఎర్రగా చారలు పెట్టుకుంది. బ్రతుకే ఎర్రని మంటగామారి, భయం గొల్పటానికి ప్రయత్నిస్తోంది.

అతను చకచకా నడిచేడు.

దుమ్ము, ధూళితోనిండిన రోడ్లని గడిచి సిమెంటుచేసిన మెయిన్ రోడ్డు ఎక్కేడు. కాళ్ళు నొప్పులు పెడుతూవున్నా లెక్కచెయ్యకుండా నడిచి మెయిన్‌రోడ్ చివరకి వెళ్ళేడు.

రేకులు, డబ్బాలు, ఇంజన్లు, చెడిపోయిన లారీలు, జీపులు. ఆ 'గారేజీ' రణరంగంలాగా వుంది. టూల్సు పట్టుకుని టింగ్ టింగ్ మనిపిస్తూ, ఆయిలు మరకలయిన కాకిబట్టల్తో పనిచేస్తూ వున్నారు కుర్రవాళ్ళు. చెడిపోయిన ఇంజన్లని మరామత్తుచేసి పంపించే కృషిలో నిమగ్నమయి వున్నారు – అక్కడివాళ్లు. క్షణమన్నా తీరికలేని నిరంతర వ్యాసంగం.

ఆ గేటులో నిలబడి వున్నాడు ఒక భయంకరాకారుడు. మిడిగుడ్లు. రేగిన దుబ్బు జుత్తు. ఆరడుగులు అజానుబాహువు. అతను ఆ 'గారేజీ' యజమాని. 'అతన్ని' గుర్తించాడు, అతను. 'అతనే' 'అబ్బయ్య' కి తండ్రి. రాత్రింబవళ్ళు కష్టించి పనిచేసి పైకివచ్చి ఇప్పటికి ఒక గారేజీ యజమాని అయాడు ! అబ్బయ్య ఎప్పుడో – ఇంట్లోంచి కొంతపైకం తస్కరించి దేశాలుపట్టి పోయాడు. కాల్నిలవని, వళ్ళువంగని అబ్బయ్య ఇప్పుడు ఎక్కడ వున్నాడో ! ఆ రోజుల్లో అబ్బయ్య అతని ముఖ్య స్నేహితుడు.

'ఏం గావాలి ?' – అతన్ని చూసి 'అబ్బయ్య తండ్రి' అడిగాడు. అతను తిన్నగా వెళ్ళి 'అతని' ముందు నిలబడ్డాడు. తల వంచుకుని –

'పని కావాలి' అని అడిగాడు సూటిగా.

'ఏం పని చేస్తావు ?' అబ్బయ తండ్రి, అడిగాడు.

'ఏదయినా సరే. నేను అబ్బయ్యకు స్నేహితుడిని.'

'తెలుసు ! ఆపని చేస్తావా?' – మొహమంతా చమట్లతో, ఇంజన్లుతో కుస్తీ పడుతున్న కుర్రాళ్ళని చూపించాడు – అబ్బయ్య తండ్రి, అతనికి.

'చేస్తాను'

'ఎంతగావాలి'

'ఎంతయినా సరే'

'ఎప్పుడు చేరతావు ?'

'ఇప్పుడే. ఈ క్షణమే'

'అయితే – సరే. నా వెంట రా.' అన్న, అబ్బయ్య తండ్రి వెంట వెళ్ళేడతను. అబ్బయ్యతండ్రి బట్టలు మార్చుకుని రంగంలోకి దిగాడు. ఇంజన్ని వూడదీసి రిపేరు పూర్తిచేసేసరికి అర్థరాత్రి దాటింది. 'ఇక ఇవాల్టికిచాలు. రేపు ఆరింటికిరా.' అని పొమ్మన్నాడు అబ్బయ్యతండ్రి. అతను బయటపడ్డాడు. చల్లనిగాలి వీచింది. నిబ్బరంగా అడుగులువేసి ఇంటివయిపు సాగాడు అతను.

అతను ఇల్లు చేరబోతూండగా – భయంతో పరుగులుపెడ్తున్న ఒక యువతీ, ఆమెను వెంటాడ్తున్న ఇద్దరురోమియోలు, ఎదురయారు. ఆమె గజగజ వణికిపోతూ వుంది. వచ్చి అమాంతం అతని ఎదర కూలబడింది. నరికిన అరటి బోదెలాగా.

'నన్ను రక్షించండి. ఆ రాక్షసులు నా ప్రాణాలు తీస్తారు' అంది దీనంగా, ఆమె.

వాళ్ళు చిరుతపులుల్లాగ వచ్చారు. ఆమె వెనకాలనే.

ఎర్రకళ్ళ, గళ్ళచొక్కావాడు ఆమెను జుట్టు పట్టుకుని పైకెత్తాడు, రాక్షసంగా.

దుబ్బుజుత్తువాడు ఛళ్ళున ఆమెమొహం మీద కొట్టాడు, కసిగా, బలంగా.

'ఆగండి' అన్నాడతను.

వాళ్ళు క్రూరంగా అతన్ని చూసారు.

'ఏమిటీ దౌర్జన్యం ? !'

'ఏమిటి బే ?'

'ఎవడ్రా నువ్వూ ?'

'మర్యాదగా నీదార్ని నువు పో. నీకనవసరం'

'నీకు ప్రాణాలమీద ఆశలేదా ?' - అని వాళ్ళు ఆ అమ్మాయిని చిత్రహింసలు పెట్టసాగారు. అమె జుట్టుచిందర వందరయింది. చీరచిరిగి పోయింది. ఆమె శరీరం వాళ్ళ దవుర్జన్యానికి గురవుతుంది. నిస్సహాయంగా మూల్గింది ఆమె. ఒకస్త్రీని శిక్షించటాన్కి ఎగబడ్తున్నారు వాళ్ళు! మగధీరులు. అసమాన మయిన ప్రతాప విరాజితశూరులు !

'అమ్మా' బాధగా మూలిగింది ఆమె. గిలగిలలాడింది. వల వలా ఏడ్చింది.

ఆమె మొహాన్ని కరిచాడు గళ్ళచొక్కావాడు, ఒకజంతువు లాగా. ఎర్రగా అయింది ! ఆదిచూసి అతని గుండెల్లో మంటరేగింది. ఎక్కడలేని శక్తితో, ఎగిరి ఒక్కతన్ను తన్నాడు, ఆ ఇద్దరినీ. పది నిముషాలపాటు ముష్టియుద్ధంసాగింది. ఆయాసంతోవగర్చి, దెబ్బలుతిని వాళ్ళు ఇద్దరూ కాలికి బుద్ధిచెప్పారు. ఎక్కడిదీ బలం ? ! మొత్తాన్కి తనూ బలవంతుడే ! శౌర్యంగలవాడే !

ఆమె ఏడ్చింది.

'ఇక ఫర్లేదు. వెంటనే ఇంటికివెళ్ళు' - అన్నాడతను.

ఆమె ఏడ్చింది.

'నాకూ ఇల్లు లేదు' అంది.

'అయితే సరే. మాఇంటికిరా.' అని అతనునడిచాడు. ఆమె అతన్ని అనుసరించింది. ఆతని వెనక నడుస్తూనే - తనకథ చెప్పింది.

తల్లిలేదు. తండ్రి రెండోపెళ్ళి చేసుకున్నాడు. సవతి తల్లిపోరు. తండ్రి నిస్సహాయత. సవతితల్లికి ఆమెమీదపగ. ఆపగతోనే జులాయిగా తిరుగుతున్న - తనతమ్ముడికి కట్టబెట్టాలని చూసింది. ఆమె తప్పించుకుని పారిపోయింది. వాళ్ళు వెంటబడ్డారు. ఆగళ్ళచొక్కా వాడే ఆమె సవతితల్లి తమ్ముడు !

గుమ్మంలోనే - కూర్చుని వుండిపోయి-

గాజుకళ్ళతో అతనికోసం ఎదురు తెన్నులు చూస్తూవుంది అతని తల్లి.

'నాన్నా. ఇప్పటిదాకా ఎక్కడికెళ్ళావు ?' అని అడిగింది ఆదుర్దాగా

'పన్లోకి వెళ్ళానమ్మా.'

'పనా ? !'

'ఆ పన్చేస్తున్నాను. పన్చెయ్యకపోతే డబ్బు ఎక్కడ్నుం చొస్తుంది ! నిన్ను ఎలాచూసుకోనూ ? నేనుగాకపోతే నిన్ను మరెవరు చూస్తారు ?' అన్నాడు, ఆర్ద్రంగా.

అమ్మ ముసలిమొహంలో ఆనందం ఘండటం అతను గమనించాడు, అతను తృప్తిగా నిట్టూర్చాడు. క్రీనీడలోనుంచున్న 'ఆమె'ని గమనించింది ముసలామె. అది గ్రహించి - 'ఈమె నాస్నేహితురాలు. నేను ఇంట్లోలేనప్పుడు నిన్ను చూసుకుంటుందని నీకు సాయంగా వుంటుందని, తీసుకొని వచ్చాను. లేకపోతే ఎలా ?' అన్నాడు.

అమ్మ ఆమోదసూచకంగా తల ఆడించింది.

దొడ్లో కాలుచేతులు కడుగుకుని, తువాలుతో మొహం తుడుచు కుంటూ వసారా గుమ్మంలోకి వచ్చాడతను.

మనిషికి అర్హత కావాలి. తన కాళ్ళమీద తను నిలబడ్డప్పుడే ఆ అర్హత అతనికి అంది వస్తుంది- ఋజువయిన జీవనమార్గం వెంట బ్రతుకు బండి సులువుగా నడవగలుగుతుంది. ఆత్మ విశ్వాసమే దాని ఇంధనం ఆ ఇంధనం పుష్కలంగా లభించే తరగని గని ఇన్నాళ్ళకి తనకి కనిపించింది. అదే తన తృప్తి.

లోపల్నుంచి అమ్మ పిలిచింది. అతను ఆలోచనల్ను ఆపి వెనుదిరిగేడు. లోపలికి వెళ్ళబోతూ అతను స్విచ్ వేసేడు.

దీపం వెలిగింది !

చీకటి, దాన్ని ఆవరించుకుని వున్న భయం దూరంగా పారిపోయాయి. ఎంతో సంతోషంతో - ఆతను భోజనాన్కి వెళ్లేడు.

((((((•))))))